# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ౨౨, జనవరి, ౧౯౨౧. | చందా సం॥ రు ౩.
సంచిక ౪. | | విడిసంచిక అ ౧.


## ఓమ్.

### ఉత్సవ ప్రార్థనము.

పరమేశ్వరా! మేము కరములుమోడ్చి ఉత్సవద్వారముకడ నిలిచినారము. ఈమహోత్సవమునకు నీవే అధిష్ఠానదేవతవు. నీవు ఒక్కడవే మాకు పూజనీయుడవు. భజనీయుడవు. నీవే మాయెల్లరి హృదయముల నీవైపునకు ఆకర్షించుచున్నావు. నీవే మా మానసముల కలంచివైచుచున్నావు. చేసిన పాపములకై పశ్చాత్తాపతప్తుల జేయుచున్నావు. పుణ్యచింతల మా హృదయములో తలయెత్త చేయుచున్నావు. నీనామ సంకీర్తనమునందు రుచిని కల్పించుచున్నావు. నీ ఉపాసనయందు మాధుర్యమును కలిగించుచున్నావు. నీ ఆజ్ఞలపట్ల శ్రద్ధాళువుల గావించుచున్నావు. సకల సంబంధములలో జాగ్రత్తతో మెలంగునట్లు చేయుచున్నావు. మనస్సును బహుమార్గముల ప్రబోధించుచున్నావు. ఉత్సవమున ప్రవేశింప మమ్ము ఆయత్తము చేయుచున్నావు. నీ వాక్కును వినవలయునని మనస్సు త్వరపడుచున్నది. నీ దర్శనమును పొందవలయునని అభిలాష అధికమగుచున్నది. కాలము వృథాగా పోయెగదా యని చింత మిక్కుటమగుచున్నది. జీవితమును ధన్యము చేసికొనవలయునను ఆతురత మెండగుచున్నది. నీ సాక్షాత్కారమునకై యెదురు చూచుచున్నాము. దయానిధీ. రమ్ము నీ పాదసంస్పర్శచే మా డెందముల పరిశుద్ధము చేయుము. నీకటాక్షవీక్షణముల మాపయి ప్రసరింపజేయుము. "ఉత్సవము, ఉత్సవ"మని ఉబ్బులాడుచున్న మాకు ఆశాభంగము కలుగనీయకుము. మా మానసములో కలుగుచున్న ఆ కాంక్షలను ఫలింపజేయుము. మా జీవితమును ఉన్నతము జేయుము. మమ్ము అశీర్వదింపుము. బ్రాహ్మసమాజమును ఆశీర్వదింపుము. నీనామము దిగ్దిగంతముల ప్రతిధ్వనించునట్లు చేయుము. సర్వజనులును నిన్ను ఒక్కనినే ఆరాధనచేసి ధన్యాత్ములగునట్లు కరుణింపుము.

---

"తే. భక్తజన సంతతానంద భద్రకరము
భూరిసంసార సాగరోత్తారణంబు
నవ్యయానంద మోక్ష దాయకము నైన
నీపదధ్యాన మాత్మలో నిలువ నీవె!"

---

## ఆత్మపరిశోధనము.

పరిశీలించవలసిన బ్రహ్మోత్సవము సమీపించుచున్నది.

పాప్రేశ్వరుడు హృదయమందిరమున ప్రవేశింపవచ్చుచున్నాడు. పయిపయిపింగారములతో కాలమును వృథా చేయరాదు. అంతశ్శుచిపై మనదృష్టిని నిలుపవలయును. ఆత్మపరిశోధనను గడంగవలయును. సర్వసాక్షియగు ఈశ్వరుని సన్నిధానమున హృదయపరీక్షను పూనుకొనవలయును. ముఖ్యముగా మూడుమార్గముల మన ఆత్మలను పరిశోధింపవచ్చును.

౧. భగవద్విషయమున ౨. స్వవిషయమున ౩. అన్యుల విషయమున. మున్ముందుగా దైవవిషయమున మన మనస్సు ఎట్లున్నదో పరీక్షింపవలెను. ఈశ్వరునియందు విశ్వాసము మనకు నానాట గాఢమగుచున్నదా? లేక సన్నగిల్లుచున్నదా? లేక అటుగాక యిటుగాక యుయ్యాలలూగినట్లు విశ్వాస అవిశ్వాసములమధ్య నూగులాడుచున్నదా? గాఢమగుచున్న, సంతోషమే. సన్నగిల్లుచున్నచో, కాలవిలంబనము చేయ వలనుపడదు. ఊగులాడుచున్నచో, నిలువబడును పాయమును అన్వేషింపవలయును. ఇక ఈశ్వరాజ్ఞలపట్ల మనచిత్తము ఎట్లు వర్తించుచున్నది? ఈశ్వరాజ్ఞను శిరసావహించుటకు మనసు సిద్ధముగా నున్నదా? అతని పేరెత్తగనే పిడుగుపాటునవలె గుండెలు ఝల్లుమనుచున్నవా? ఈశ్వరోపాసనయందు మనస్సు సంతోషించుచున్నదా? సకలసాధనలపట్లను నిష్ఠయున్నదా? భగవన్నామస్మరణయన్న నోరు ఉబ్బులాడుచున్నదా? ఇవ్విధమున ప్రతివిషయమునుగూర్చి చింతించి మనస్సును చక్కపఱచుకొనవలయును.

ఇక స్వవిషయమున ప్రాపంచిక సుఖములపట్టున మన డెందమెట్లున్నదో చూడవలయును. అనుచితమైన సుఖాభిలాషచే ఆత్మ కృశించి పోవుచున్నదేమో గమనింపవలయును. భోగలాలసత్వమునకన్న మిన్నయైన విరోధి ఆత్మాభివృద్ధికి మఱియొకటిలేదు. ఒకవైపున అతిసుఖాభిలాష యెట్లు మాన్పమో, అట్లే అరోగ్యనియ

నములను అతిక్రమించి శరీరమును కృశింగచేయుటయు నింద్యమే. దేహము భగవంతుని ఆలయము. శరీర సంరక్షణము మన విధాయక కృత్యము. అన్నిటిని మించి అహంభావము లోన బలిసిపోయినదేమో చూచుకొనవలయును. అహంకార పూరితునకు ఈశ్వర దర్శనము లభ్యముకాజాలదు. అహముతో నిండియున్న లోన ఈశ్వరుడు కాలు పెట్టుటకు చోటుండదు. బహువిధములైన గర్వములు మనల పట్టి పీడించుచుండును. మన పాండిత్యమును పలుకుబడిని చూచుకొని, మన అధికారమును అందమును చూచుకొని మనమెంతయో గర్వితులమగు చుందుము. ఈ గర్వాంధకారము పటాపంచలయిన గాని ఈశ్వరజ్యోతి ప్రవేశింపజాలదు. చక్కగా ఆలోచించితిమేని ఇట్టి అహంభావమునకు నిసుమంతయిన హేతువు కనుపింపదు.

అన్యుల విషయమున గూడ మనమెట్లు ప్రవర్తించుచున్నామో పరీక్షింపవలయును. సమీపస్థులగు భార్యాపుత్రాది బంధువులు గలరు. స్నేహితులు గలరు. స్వదేశీయులు గలరు. పరదేశీయులు గలరు. విరోధులు గలరు. వీరిలో నెవ్వరెవ్వరి పట్టున ఏయే విధముల ప్రవర్తించుచున్నామో ఒక్కసారి చూచుకొనవలయును. ఎవ్వరెవ్వరిని ఏయే చందమున చూడవలెనో ఆ చందమున చూచుచున్నామో లేదో విడివిడిగా శోధింపవలయును. భార్యాపుత్రాది బంధువర్గము మీది మోహముచే తదితరుల యెడల కనబఱుపవలసిన ప్రేమాతిశయమును కనబఱచుట లేదేమో ముఖ్యముగా గమనింపవలయును. బంధువులకంటె స్నేహితులకంటె దేశము మన భక్తి శ్రద్ధలకు అధికముగా తగియున్న సంగతిని మనము మఱువగూడదు. ఎవ్వరిమీది ప్రీతియైనను ఈశ్వర ప్రేరితమని మనము గ్రహించవలయును. తుదకు మనకు అపకారము చేసినవారు సయితము మన ప్రేమకు పాత్రులన్న సంగతిని మనము విస్మరించగూడదు.

ఈపరిశోధన యొక్క యుద్దేశమేమి? హృదయ సదనమును శుభ్రపరచుటయే. ఈశ్వరుడు తన పవిత్ర సింహాసనమును అందు ప్రతిష్ఠించుటకు అవకాశమును కల్పించుటయే.

పా. న.

---

## ప్రార్థన గీతము.

——:($):——

పల్లవి.

దేవ బ్రోవరా, నీ దాసులముర, నీవె గాక
  వే రెవ్వరు దిక్కు మాకుర॥ దేవ॥

చరణం.

సృష్టికారణా, సుహృదయవాహన,
  సుందరాంగ మమ్ము బ్రోవు సుజనపాలన॥ దేవ॥
మంచి నడతలు మా కిచ్చి బ్రోవర,
  మంగళాంగ నీదుమహిమ పొగడ వశమురా॥ దేవ॥
నీకె మ్రొక్కెదం, ఓ నిర్గుణావన,
  నీవె జగము, నీరరాసి నీవె యంతయు॥ దేవ॥

య. స.

---

## బ్రహ్మోత్సవము.

——:o:——

బ్రహ్మోత్సవము వచ్చినది. బ్రహ్మమందిరము స్థాపింపబడినదినము వచ్చినది. ఆ దినము మహా పవిత్రమయినది; హిందూదేశపు మత చరిత్రయందు నూతనశక ప్రారంభము ఆ దినము దర్శించియున్నది. దేశమప్పుడు ఆధ్యాత్మిక అంధకారమున మునిగియున్నదని చెప్పిన అతిశయోక్తి కాదు. ఋషీశ్వరుల జన్మభూమియగు భారతమున పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమున ముప్పదికోట్ల దేవతలు హిందువుల భక్తి శ్రద్ధలు పొందుటకు ఒకరితో నొకరు తగవులాడుచు వారి పోట్లాటలతో మతవాతావరణము నింపివేయుచుండిరి. వారి అనుచరులగు జనులు తమ దేవతల ననుకరించి భిన్నజాతులుగ నేర్పడి ప్రాముఖ్యము కొరకు నిరంతరము పోట్లాడుచు తమ కులకక్షల మూలమున దేశమునుండి శాంతి, లక్ష్మి, స్వాతంత్ర్యములను పారదోలిరి. జనులు శిలాహృదయులై శిలల పూజించుచు ఆధ్యాత్మిక జడత్వమును పొందిరి. అట్టి అంధకారసమయమున రాజర్షి రామమోహనుడు బ్రహ్మధర్మమును బోధించి బ్రహ్మమందిరమును నిర్మించి నవయుగ ధర్మమును నవయుగ దేవాలయమును స్థాపించెను. ఆ దినముయొక్క పవిత్రత, ఆ దినముయొక్క గోప్యార్థము, ఆ దినమునందు దాగియున్న విశేషఫలము రాబోవు దినములందు, వత్సరములందు, శతాబ్దములందు క్రమక్రమముగా బహిర్గతమగును. రాబోవు వత్సరములందు ఆ దినమును పర్వదినముగ భావించి సమస్త హిందువులును ఆ పుణ్యదినమున ఉత్సవమును జరపి ఆనందమును పొందుదురనుటకు సందియము లేదు. కాని, బ్రహ్మలారా, మనకు మాత్రము ఈశ్వరుని అపారమగు నిర్వ్యాజమగు కరుణచే అట్టి ఆనందము ఇప్పుడే లభించుచున్నది. ఆ పవిత్రదినమున అమిత ఉత్సాహముతో ఉత్సవమును జరపి ఆనందమును పొందుటకు ప్రయత్నింతురు గాక!

ఉత్సవమునందు మనము పొందవలసిన విషయములు రెండు కలవు—మనుష్యుని యెడ ప్రేమ, ఈశ్వరుని యెడల భక్తి. బ్రహ్మమందిరము రెండు స్తంభములమీద నిర్మింపబడినది—మానవ సౌభ్రాతృత్వము, ఈశ్వరపితృత్వము. నవయుగధర్మము ఈ రెండు సూత్రములలో నిమిడియున్నది. ఒక్క ధర్మముచే పాలింపబడి, ఒక్క విశ్వముగ బంధింపబడి, ఒక్క అమోఘమగు బుద్ధిచాతుర్యమును వెలిబుచ్చు ఈ అనంతగోళములు ఒక్క పరమేశ్వరునిచే సృజింపబడి పాలింపబడుచున్నవి.

సమస్తమానవులును ఆ పరమేశ్వరుని బిడ్డలు. మానవకోటి యంతయు ఒక్క కుటుంబము. అందుకును ఈశ్వరుని ప్రేమయందు జన్మించిన వారే కాని కొందరు పాదములనుండియు కొందరు ముఖమునుండియు జనింపలేదు. అందరును ఈశ్వరునియందు సమానులు. సమస్త మానవులును చేరి పరమపితయగు ఈశ్వరుని ఐకకంఠ్యమున కీర్తింపవలసియున్నది. ఇదియే నవయుగ ధర్మము—బ్రాహ్మధర్మము.

భిన్న ఆచారములు, భిన్న ప్రవృత్తులు, అజ్ఞానము, ఈర్ష్య, స్వార్థపరత్వము, గర్వము మానవకుటుంబమును భిన్నజాతులుగ విభజించి వారియందు కలహములను పెంచి ప్రేమను అడుగంటచేసినవి. సర్వమానవుల సమానత్వమును ఐక్యమును బ్రాహ్మధర్మము బోధించుచున్నది. ప్రతిమానవుడును నా సోదరుడు అని త్రికరణశుద్ధిగ ఎవరు నమ్ముచున్నారో వారే బ్రాహ్మలు. ఈ సౌభ్రాతృత్వసాధన సామాన్యవిషయము కాదు. మనుష్యులందరును సోదరులని ప్రతిమతముల వారును చెప్పుచుందురు. కాని హిందువుల కుల వివక్షతయు, క్రైస్తవులకుమాత్రమే మోక్షము కలదనియు తక్కిన వారందరకు నరకప్రాప్తియే యనియు విశ్వసించు క్రైస్తవుల సంకుచిత భావమును, మహమ్మదీయులే ఈశ్వర కారుణ్యమునకు పాత్రులనియు తదితరులు కాఫరులనియు భావించు మహమ్మదీయుల మూఢనమ్మకమును నల్లవారందరును పనికిమాలిన వారనియు తెల్లదొరలకే ప్రపంచము సృష్టింపబడినదనియు తలంచు జాతివారల గర్వమును మానవసౌభ్రాత్రమునకు వేరుపురుగులుగ నుండి నిరంతర కలహములకు కారణము లగుచున్నవి. బ్రాహ్మసమాజమునందు సౌభ్రాతృత్వమును యథార్థముగను సంపూర్ణముగను అవలంబించుటకు మనము ప్రయత్నము చేయుచున్నాము. సోదరులారా, ఈమహోత్సవ సమయమునందు సమస్త సంకుచిత భావములును ఆవల నుంచి బ్రాహ్మలేగాక సమస్తమానవులును మన సోదరులని ప్రేమసాధనచేసి పవిత్రత పొందుదుముగాక! బ్రాహ్మసోదరా, బ్రాహ్మణ ఆబ్రాహ్మణ విరోధములతో నీకు పనిలేదని గుర్తింపుము. ఇంకను నీవు నీకులమును మరచి పోలేనియెడల సౌభ్రాతృత్వమును గురించి మాట్లాడునదంతయు కేవలము పాఠమును వల్లించుటతో సమానమని తెలిసికొనుము. సమస్త మహాపురుషులను గుర్తించి వారికి నీవు నమస్సులు, చేయనియెడల సంకుచితభావము కులవివక్షత నిన్నింకను వదలలేదని భావించుము. వివిధ మతములందలి ప్రవక్తలు నీ ప్రవక్తలని గ్రహించి వారి పాదపద్మముల కడ సేవజేసి ధన్యత గాంచుము. అంతియ కాదు, సమస్త దీనులును, సమస్త పాపాత్ములును, సమస్త దుర్మార్గులును నీ సోదరులని వారి హైన్యమును గురించి, వారి పాపములను గురించి, వారి దుర్మార్గమును గురించి విలపింపుము. ఛీ, ఛీ యని వారినుండి పారిపోక, ప్రేమాశ్రువులు కార్చుచు వారిని ప్రేమాలింగనము చేసి ధన్యుడవు కమ్ము. సోదరా, సౌభ్రాతృత్వమనిన మాట కాదనుము, హృదయపూర్వకముగు, త్రికరణశుద్ధియగు విశ్వాస మని గ్రహింపుము. ఉత్సవ సందర్భమున మానవసౌభ్రాత్రమును పూర్తిగ ఆచరించుట నేర్చుకొనుము. అప్పుడే నీవు ఈశ్వర పితృత్వమును గ్రహింపగలిగియుందువు.

తండ్రీ, తండ్రీ యని ఈశ్వరుని ప్రార్థించుచు మానవుని ధిక్కరించిన యెడల ఈశ్వరుడు నిన్ను గుర్తింపడని ఎరుంగుము. సమస్త మానవుల యెడ ప్రేమ కలిగినపుడే ఈశ్వరుడు నీప్రార్థనల ఆలకించును.

ఉత్సవ సమయమున ఈశ్వర సహవాసమును పొంది ఆనందింప నేర్చుకొనుము. ఈశ్వరుడు నీ సంపూర్ణ హృదయమును కోరుచున్నాడు. వివిధవస్తువులను ప్రేమించుచు ఈశ్వరప్రేమకు నీ హృదయమునందు ఒక మూలమాత్రము వినియోగించినయెడల ఈశ్వరుడు తృప్తిపొందడు. ఈశ్వరుని ప్రేమ నీ హృదయమును సంపూర్ణముగ నిండివేయనిమ్ము! ఈశ్వర ప్రేమ నీ జీవితమును సంపూర్ణముగ రాజ్యముచేయనిమ్ము! సమస్త వస్తువులును ఈశ్వరుని కొరకు-యీశ్వరుని కొరకు మాత్రమే-ప్రేమింపుము. అప్పుడు యీశ్వరుని సహవాసము నీవు పొందుదువు, అప్పుడు యీశ్వరుని శాంతి నీ హృదయమును నీ జీవితమును నింపివేయును. సోదరా, ఉత్సవము ఏతెంచినది. యీశ్వరుడు—పరమపిత యగు, బ్రాహ్మధర్మ ప్రదాతయగు—మన యనుంగుతండ్రి నీకొరకు ఎదురుచూచుచున్నాడు. „బిడ్డా, నాకేమి కానుకగ తెచ్చితి”వని చిరునవ్వు నవ్వుచు ఆయన నీ వైపునకువచ్చును. సోదరా, మన తండ్రికి ఏమి అర్పించెదవు? నీ జీవిత పుష్పమును ఆయన హస్తమునందుంచి ధన్యుడవు కావా? పాపముయొక్క ఎరుపుతో, అవిశ్వాసము యొక్క నలుపుతో, ధర్మకాంక్ష యొక్క ధావళ్యముతో, ఆశయొక్క గులాబితో వివిధరంగులుగల నీ జీవితపుష్పమును ఆయనకు అర్పించి “ప్రభో, నీయిచ్ఛయే నెరవేరును గాక!” అని ఆయనను ప్రార్థించి నిత్యానందమును నిరంతర కైవల్యమును పొంది, సోదరా, ధన్యుడవు కమ్ము.

బాహులుడు.

VIRESALINGAM THEISTIC ... NO.............. RAJAHMUNDRY

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, ౨౨, జనవరి, ౧౯౨౧.

## ౧౮౩౦ సం॥ జనవరి ౨౩.

—o:o:o—

ఈదినము మహాసుదినము, మహాపుణ్యదినము. 'ప్రాణాధారుడు, జీవనవల్లభుడు అగు పరమేశ్వరునికి అభిముఖులు కండు, శుష్కించిన జీవనములు శక్తివంతములు చేసికొనుడు, పాపకళంకితములయిన వర్తనములు పరిశుద్ధముచేసికొనుడు, అధోగతి జెందియున్న మీ సంఘమును దేశమును సముద్ధరించుకొనుడు' అని శ్రీ రామమోహనుడు తోడి దేశీయులను నాడు ప్రబోధించెను. 'సాంఘిక రాజకీయ హైన్యమంతయు ఈశ్వరోపాసన మూలమున తొలగగలదు; జాతిమత భేదములన్నియు మరచి జగదేకపితయొక్క సన్నిధానమున జేరి ప్రేమభయపూర్వకముగ ఆరాధింపుడు, ధ్యానింపుడు, ప్రార్థింపుడు; మీ సకల సంతాపములు తొలగి ఐహికాముష్మిక సుఖములు రెండును చేకూరును' అని ఆతడు ఆకాలపు భారతీయులను హెచ్చరించెను. మహాయోధునివలె సంఘ దురాచారముల నుమ్మూలించుటకు, రాజకీయ అక్రమములను అణచుటకు పోరాడిన ఆమహానీయుడు ఈశ్వరోపాసనా మహత్త్వమును అతీవ వెల్లడించెను. ఆతని యుపదేశము స్వానుభవము నుండి వెలువడినది. విషయలోలురై దురాచార గ్రస్తులై నిజస్వభావము మరచిన తోడి దేశస్థులు ఆ సందేశ విశేషత్వమును వెంటనే గుర్తింపజాలక పోవుటలో ఆశ్చర్యము లేదు. కాని ఆమహాపురుషుడు భారతవర్షము యొక్క భావి అభ్యున్నతి యంతయు బ్రహ్మోపాసన మీదనే ఆధారపడియున్నదని దృఢముగ విశ్వసించి సకలకులముల వారు, మతములవారు కలసి యేకేశ్వరుని ఉపాసించుటకై బ్రహ్మమందిరమును ఆ పుణ్య దినమున స్థాపించెను. ఆప్రతిష్ఠ నెలకొల్పబడినది మొదలు హిందూదేశమున నవజీవనము ప్రారంభించి పెంపొందుచున్నది. మన ఆత్మలు ఈశ్వరుని వైపునకు త్రిప్పబడిన ఆపుణ్య దినము యొక్క యుత్కృష్టత ౯౦ సంవత్సరములు గడచిన తరువాత ఇప్పటికిని గుర్తింపజాలకున్నామా? లేదు. ఉపాసనామహిమను తమ తమ జీవనములలోనె గ్రహించినవారు పలువు రిప్పుడు మన దేశములో గలరు. వారి జీవనముల ద్వారమున ఉపాసనా ఫలములుగా నానా సత్కార్యములు ప్రభవించినవి. అవి కన్నులారగాంచుచు ఆమహాదినమును మన మెటుల చులకనచేయ గలము?

అది మాహాత్మ్యదినము. మన జాతీయ జీవనమున మహాసంక్రాంతి పర్వము. ప్రక్కకు ఒరగుచు సూర్యమండలమునకు దూరమయి శీతలముచే పీడింపబడి తిరిగి తాను సూర్యున కభిముఖముగ మరల్పబడి యుష్ణమును బడయుచు నవజీవనమును ఆనందముతో అనుభవించుటకు ఆరంభమయిన సంక్రాంతి దినము భూగోళమునకు సంతోషదినము గదా? అటులనే ఈశ్వరునుండి తొలగి పాపమునందు మునింగి కృశించి తిరిగి తాము సత్యశుభప్రియుడగు ఆతని వైపునకు త్రిప్పబడి దరోత్సాహము బడసి నూతన జీవనమును పొందుటకు మొదలిడిన ముహూర్తము భారతీయులకు ఉత్సవ సమయము గాకుండునా? సంక్రాంతి తరువాత ఈమహాత్మ్యము వచ్చుట యెంతయు సముచితముగ నున్నది. బాహ్య ప్రకృతియందు సూర్యుని సామీప్యముచే పరివర్తనము ప్రారంభమైనటులనె, అంతర జీవనమునందును ఈశ్వర సాంగత్యముచే పరివర్తనము ప్రారంభింపవలెనని మనల మన ముద్బోధించుకొనుటకు సంక్రాంతి తరువాతి దినములు మిక్కిలి తగియున్నవి. మన ఆత్మ ప్రకాశకుడు, భానుల కెల్ల భానుడు అయిన పరమాత్ముని సందర్శనమునకయ్యి బ్రహ్మోత్సవమున మనము ముఖ్యముగ ఆతుర పడవలెను.

రామమోహనుడు ఉపాసకమండలి ప్రతిష్ఠించిన తరువాత నవజీవనము ప్రారంభమయిన దనుటకు నిదర్శనములుగ నేవి కాన్పించుచున్నవో వానిని కూర్చి యించుక తలపోయుదము. ఈ నవయుగమున, విగ్రహాపూజ విడిచి తత్సంబంధమయిన మూఢవిశ్వాసముల నుండి విముక్తులయిన ఏకేశ్వరారాధకులు, కులభేదము త్యజించి దాని దుష్ఫలములయిన సమస్త సంకుచిత వర్తనలను విడనాడిన ప్రేమ సాధకులు, స్త్రీల యెడ ప్రబలిన హీనభావము విసర్జించి వారి హైన్యమునకు కారణములుగ నున్న అన్ని యాటంకములను తొలగించిన యుదారపురుషులు, అస్వాతంత్ర్య జీవన

ము యొక్క నికృష్టతను రోసి స్వాతంత్ర్య జీవనమునకు అడ్డుగనున్న సమస్త సాంఘిక రాజకీయ పరిస్థితులను పోనడచుట కుద్యుక్తులైన దేశభక్తులు—వీరెల్లరు బ్రహ్మోపాసన నుండి బలము పొందినవారలె. జీవన మున్నతస్థితి నొందించుటకు సోపానములుగ వివిధదీక్షలు వెలసినవి. మహర్షి దేవేంద్రనాథుడు, బ్రహ్మానంద కేశవచంద్రుడు, పండిత శివనాథశాస్త్రి, ఆనంద మోహనబోసు మున్నగు బ్రాహ్మసాధకులు ఏయే దీక్షలను స్వీకరించి పాలించి ధన్యులయిరో స్మరింతుము గాక! దీక్షలేని జీవనము దారము తెగిన గాలి పటము. తిరిగి ధర్మదీక్షలు, ధర్మవ్రతములు ప్రారంభమయి, జ్ఞానులు, భక్తులు, వీరులు, ఉద్భవిల్లుచున్నారు. మన దేశముయొక్క భవిష్యత్తును గూర్చి పరితపింప పనిలేదు. సమస్త కళ్యాణములును సమకూరును. సూర్యోదయమయిన తరువాత చీకటి యుండదలచినను ఉండనేరదు. తన సంతానము తనకు దూరముగ పోయి దురపిల్లునప్పుడు ఈశ్వరుడె వారిని తిరిగి తిరిగి తన దగ్గరకు తీసికొనును. ఈశ్వరునకు అనుగ్రహము కలిగినది. నాటినుండి నేటిదనుక నవజీవన చిహ్నములు భారతజాతియందు గన్పట్టుచునేయున్నవి. విశ్వాసముతో, ధైర్యముతో ఈశ్వరుడు చూపు మార్గమున భారతీయులు నడతురు గాక! ఈశ్వరోపాసనను అలవరచుకొని జాత్యభివృద్ధికి వలసిన ఆత్మీయశక్తిని సంపాదింతురు గాక!

బ్రాహ్మసమాజోద్దేశము ఏయొక్క దీక్షయు కాదు; ఏయొక్క సదాచారమును కాదు; ఏయొక్క ధర్మానుష్ఠానమును కాదు. ఇప్పటికి అనుసరణములోనికి వచ్చిన దీక్షలె, సదాచారములె, ధర్మానుష్ఠానములె గాక జీవనముయొక్క చిరనూతన వికాసమునకు తోడ్పడు నిట్టివాని నెన్నియొ నిరంతరము పొడమచేయు ఈశ్వరోపాసన బ్రాహ్మసమాజోద్దేశము. బ్రాహ్మసమాజికులు ఏ బాహ్యాచరణములకో సర్వప్రాధాన్య మొసంగుచు ఆదర్శము సంకీర్ణపరచుచు తమలో తాము తగవులాడుచు బ్రాహ్మసమాజ మూలోద్దేశమును తమయొక్కయు తోడి జనుల యొక్కయు దృష్టినుండి తొలగిపోనియ్యకుందురు గాక! ఎవరి శక్తి ననుసరించి వారు దీక్షల పెట్టుకొని పాలించుచు ఈశ్వరోపాసనయందు బ్రాహ్మలెల్ల రేకముగ కృషిసలుపుటకు ప్రయత్నింతురు గాక! అంతియ గాదు, సర్వమతములకు సర్వకులములకు జెందిన యితరులెల్లరు ఈశ్వరోపాసనయందు తమతో చేరుటకు అవకాశము కలిగింతురు గాక! తమ దేశీయులకు అనువగు దేశీయ విధానముననె యుపాసనా ప్రణాళిని నడపుదురు గాక! బ్రహ్మోపాసనా వ్యాపనమునందు తమ శ్రద్ధను ముఖ్యముగ నిలుపుదురు గాక!

---

# బ్రహ్మోపాసన.

—:($):—

## యోగాభ్యాసము.

నూతనజీవనము నొసంగు నిట్టియోగము నెవరు త్రుణీకరింప గలరు? ఐహికజీవనమును బూర్ణముగ వదలివేసి నూతన దివ్యజీవనము నెవరు గ్రహింపరు? ముసలి కద్యంజనాది సంస్కారము లొనరించు సుశీలత మొదలగు మైపూతలచే మెఱుగిడుట మాత్రముచే దృప్తి జెందక ముసలిరూపమును బూర్ణముగ వదలి దివ్యరూపము నేల ధరింపరాదు? భగవదారాధన మెల్లపుడు దూరమునుండియె చేయనేల? మన మెప్పుడున్నను నానావిధంబులగు నిత్యకృత్యములలో వేనియందు సక్తులమై యున్నను భగవానుని ముఖాముఖి దర్శించుచు గాఢమగు యోగానుసంధానమున నాతనియందేల జీవింపరాదు. అనేక ప్రాచీనార్య వేదాంతులవలె యోగాభ్యాసమునకై వనములలోనికి గాని గిరిగహ్వరములలోనికి గాని పోవనక్కరలేదు. ఆయనంతుని దర్శించుటకై యతులకు విధింపబడు నేకాంతతానిశ్శబ్దతల నాశ్రయించి సంసారమును, స్నేహితులను, సాంసారిక సాంఘికవిధులను త్యజింప నక్కఱలేదు. మనలో ప్రతివ్యక్తియు దానున్న స్థానమును విడువక తనకీశ్వరునిచే నియమితంబగు పదవియందె సుస్థిరుండై వివిధంబులగు జీవిత వ్యాపారములందును భవసంక్షోభములందును సంఘమందును సంసారమందును స్వసంకల్ప మీశ్వరసంకల్పముతో సుతిగూర్చి యాపరమాత్మతో నవియుజ్యమగు నాత్మానుసంధాన మనుభవింతము. వాస్తవమగు నపరోక్షయోగ మహంభావ మంతర్థానమైనదని భావించుటయును గాదు; భావనాకల్పిత లావణ్యరాశి యగు దైవమందాత్మ లీనమయినటులు భ్రమించుటయును గాదు. అది సత్యమందును, పరిశుద్ధతయందును జీవేశ్వరులకు గలుగు పావనానుసంధానము. ఇదియే వాస్తవయోగ మగునెడ ప్రాచీనవేదాంతులు మాత్రమే కాక మనముకూడ దాని నభ్యసించి సాధించి తీరవలయును. యోగి పూర్ణముగా బరవశుడై ఆత్మయందు బరమాత్మను, పరమాత్మయందాత్మను దర్శించునపుడాతనియాత్మకు గల ఔన్నత్యపావనత్వములును, శాంతతానందంబులును వర్ణింప నెవరితరము?

కేశవచంద్రసేను.

---

# మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు.

—:o:—

## దీక్షావశ్యకత.

[శ్రీ రవీంద్రనాథ ఠాకూరిగారి ప్రసంగములోని భాగము.]

ఒకప్పు డాయన యౌవన వయస్సున విలాసమునందును, ఐశ్వర్యమునందును లాలిత పాలితమగుచున్నపుడు హఠాత్తుగా ఆయన పితామహికి మరణము సంభవించుటచే ఆయన అంతరమునందు ఒక విధమైన గభీర వేదన కలిగెను. ఆ వేదనా ఘాతముచేత నలువైపులనున్న ఆవరణము లన్నియు ఉన్మోచనము లాయెను. ఏసత్యము కొరకా యన హృదయ మత్యంత లాలాయితమాయెనో, ఆసత్యమును నే నెక్కడ పొందుదును, ఎట్లు పొందుదును—దీని నాలోచించుటలోనే ఆయన మిక్కిలి వ్యాకులచిత్తము కలవాడాయెను.

మానవుడు తనకు నలువైపుల నున్నటువంటి సమస్త అభ్యాసములందును, చిరకాలము పరంపరగా వచ్చుచున్నటు వంటి ఆచార వ్యవహారములందును, సుఖముగా జీవితము గడపుచున్నంతవరకును, అంతర్నిహితమైన సత్యము జాగరితము కానంతవరకును, ఈ వేదన కలుగనేరదు. నిశ్చింతగ మనము నిద్రించుచున్నపుడు చిన్న పంజరమునందున్నను యెట్టి కష్టము మనకుండదు, కాని మేల్కాంచినంతనే ఆపంజరమునం దింకొక్క నిమిషమైనను నిలువజాలము. మన కప్పు డా సంకీర్ణస్థలము చాలదు. మనము ధన మానములయందావేష్టితమై యున్నంతకాలము మన కెట్టి లోటును యుండదు. మనము సంసారమునందు సుఖముగా నున్నాము, మన కింక కావలసిన దేమి యని నిశ్చింత మనస్కులమై యుందుము. కేవలము ధనమానములే కావు. పురుషాను క్రమముగా వచ్చుచున్నటువంటి సమస్త విధివ్యవస్థలు, ఆచార వ్యవహారములయందు నివిష్టమై యుండి యున్నపుడును, యిదే మంచిది, ఇంక నూతనముగా ఆలోచించు టెందుకు, ప్రయత్నించు టెందుకులే యని, యనిపించును. కాని ఒకసారి యథార్థముగా సత్యముకొరకై పిపాస జన్మించెనేని, సంసారమే మానవునికి చరమాశ్రయము కాదనియు, మట్టిలో జన్మించి మట్టిలోనే కలిసిపోవువారము కామనియు, జీవన మృత్యువులకంటే ఆత్మయే మహత్తైన వస్తువనియు, స్పష్టముగా తెలిసికొనగలుగుదుము. ఆయాత్మ ఉద్బోధితమైనంతనే చిరకాలము పరంపరగా వచ్చుచున్నటువంటి యీ అభ్యాసములు, ఆచార వ్యవహారములతో నుండిన లాభమేమి, యివి నావి కావని తలంచును. వీటిలో ఆరామమున్నది, సుఖమున్నది, యే ఆలోచనయు లేదు, చింతయూలేదు, వీటితోనే సంసార మతి స్వచ్ఛందముగా గడచి పోవుచున్నదని మాత్రము నే నెరుగుదును. కాని యివి నావి కావనియే తలంచును. సంసారమునందు పదిహేను పాళ్లు జనులు ధనమానములతో ఆవేష్టింపబడి సంతుష్టముగా యున్నటులే చిరాగతమైన సమస్త ఆచార వ్యవహారములతోనే సుఖముగాయున్నారు. కాని ఒకసారి యేదోయొక ఆఘాతముచేత యీ ఆవరణములన్నియు భిన్నమాయెనేని యిది కారాగారమా యని యనిపించకపోదు.

ఈ ఆవరణములు ఆశ్రయము కానేకాదు. ఎట్టి ఆవరణముతోను ఆబద్ధులు కానటువంటి వారు కొందరీ సంసారమునం దప్పుడప్పుడు జన్మించుచుందురు. ఆవరణముల నన్నిటిని ఛిన్నవిచ్ఛిన్నము చేయుటకై యే మహాత్ముల జీవితములందు పెద్దపెద్ద దెబ్బలువచ్చి తట్టుచుండును—సంసారమునం దభ్యస్త ఆరామమనిలోకు లవలంబించి నిశ్చింత మనస్కులై యున్న దానిని వారలు కారాగారమని నిర్దేశించెదరు. నేడు నేనిచ్చట చెప్పుచున్న వాని జీవితమునందును అట్టి ఘటనయే ఘటించెను. ఆయన యొక్క పరివారమునందు ధనాభావములేదు. చిరాగతములైన ఆచారములా, అచ్చట ఆచరింపబడెడివి. కాని ఒక్క ముహూర్తమునందు మృత్యువుయొక్క ఆఘాతమువలన జాగరితుడైనంత మాత్రముననే యింక దీనిలో శాంతిలేదని తెలిసికొనగలిగెను. నాతండ్రిని తెలిసికొనవలెననెను. ఇతరులవలె తెలిసికొన కోరినచో ఆయనను తెలిసికొనలేననెను. సత్యమును ఆయన జీవితమునందు ప్రత్యక్షముగా తెలిసికొనకోరెను. ఇతరుల నోటిమాటలతోను, శాస్త్రవాక్యములతోను, ఆచార విచారములందును ఆయనను తెలిసికొనెడి ప్రయత్నమును పరిహరించెను. అదిగో ఆయనయొక్క యుద్బోధనము—అది ప్రత్యక్ష సత్యముయొక్క ఉద్బోధనము—ప్రథమ యౌవనమునం దాయన స్వీకరించిన ఆదీక్ష ముక్తిదీక్ష. పక్షిశాబకముపై రెక్కలు మొలచినంతనే తల్లి దానికి యెగురుట నేర్పునట్లు ముక్తి కోరినటువంటి వారికి దీక్ష పరమావధి.

ఆ. చ.

—

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*

**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

**S. S. L. C. Public Examination 1921.**

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.
(2) S, S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

—::—

**S. S. L. C. Public Examination 1922.**

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0·
(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*

# కేసరి—పత్నత్రియము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటన, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 0. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసన్ని జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేధ ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

17. మేహరణమునకుమందు:—దీనిని తెల్లగుడ్డులో చరిమి రణములమీద వేసినయెడల యెటువంటి రణములను ఆర్చును. దీనివెల సీసా 1 కి అణాలు 8, 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

18. కంఠశుద్ధిమాత్రలు:—ఈమాత్రలను మాయొక్క డైరక్షన్ ప్రకారం వుపయోగించినయెడల గొంతుకట్టు, గొంతు కమ్ముకొని యుండునది పోగొట్టును బహు ఆనందముగా పాడుటకు తగుమయిన ధ్వనినిచ్చును. సంగీత విద్వాంసులకున్ను, ప్రసంగము చేయువారలకున్ను, బడి ఉపాధ్యాయులకున్ను యిది వక అద్భుతమయిన ఔషధము. యెంతపాడినను, ప్రసంగముచేసినను, ధ్వనిమార్పక యుండును:— ~~సీసా~~ 1 కి అ 8, 1 మొదలు 6 సీసాలవరకు పంపుటకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

19. సుగంధస్నానపొడి:—ఈవాసనపొడిని ప్రతిదినము దేహమునకు చరిమి స్నానము చేసినయెడల దేహమునకు సుగంధ పరిమళమును యిచ్చుటయేగాక దురదవల్ల గోకడం, మూగగజ్జి, దేహము కంపుకొట్టుట, చేతులు, కాళ్ళు, మంటలు, మేహవ్రణమువల్ల కరపాణి, తలనొప్పి, మేహతీట, యింకను అనేకవిధములయిన వ్యాధులను పోగొట్టి శరీరమును బంగారులాగున చేయును. మంచి వాసనయున్ను, లక్ష్మీకరమున్ను, ఆరోగ్యమును కలుగును. చేతిబిడ్డలకు కూడా వుపయోగించవచ్చును. వెల డబ్బి 1 కి అణాలు 8, వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

బొల్లికి ఘుందు.

పైన వ్రాయవలసినది. ఒకవారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు, మెల్లగా పనిచేయును, అన్నితత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2-0-0. 1 మొదలు 3 సీసాల వరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి పంపబడును.

వెల స్వల్పము! సీసా ౧-కి 0-8-0 అణాలు మాత్రమే!! గుణమధికము!!!

పంచభాషను చూచికొనిన మోసము కలుగదు.

## అమృతాంజనము.

అన్ని నొప్పులకు పరమౌషధము.

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్ల బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్లను బోగొట్టును. ఇవి యవి యననేల సకలవిధమైన నొప్పులకు సంజీవినివంటిది. వనమూలికలచే హిందూదేశమందు తయారు చేయబడు మంచి మందు. దీనిని విదేశములలోని అనేకులు వాడుచున్నారు. గొప్పగొప్ప వారిచే వేలకువేలు యోగ్యతాపత్రములు పొంది యున్నది. అన్ని దుకాణములలోను చిక్కగలదు. ఒకసారి పరీక్షించి చూడుడు.

## తామరతైలము.

తామర, తీట, ఏనుగగజ్జి, దురద, ఉంగరములవంటి చుట్లు, రసికారుట, వెంట్రుక లూడిపోవుట మొదలగు చర్మరోగములను నాశనము చేయగలదు. రాజారాణి బొమ్మను చూచికొనుట మంచిది. వెల ౦-౬-౦ లు మాత్రమే.

## మోహినీతైలము.

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. ౪ తులములు నూనెగల సీసా ౧కి రూ ౦-౧౨-౦.

## దంతచూర్ణము.

పంటినొప్పులకు దివ్యౌషధము; సువాసన గలిగియుండును. సర్వసామాన్యముగ వాడుటకు తగియున్నది.

డబ్బి ౧కి వెల ౦-౨-౦; ౨కి రూ ౧-౨-౦ లు.

## అమృతాంజనము డిపో,

౧౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత

డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్‌వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.

ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,

'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


Reg. No. M. 1094.

The Dharma Sadhani, Cocanada.

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


**To M. R. Ry.**

61 Jayanti Gaganna garu B. A, L

Head Master, V. H